ప్రజాశక్తి

శుక్రవారం 11 జూలై 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సీజనల్ వ్యాధులపై కమాండ్ కంట్రోల్ రూమ్

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని, 9154970454 నంబరుతో కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఓవర్‌హెడ్ ట్యాంకుల క్లీనింగ్ అండ్ క్లోరినేషన్, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఇంటింటి ఫీవర్ సర్వే తదితరాలపై క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశామని, ముందు జాగ్రత్త చర్యలకు మార్గనిర్దేశం చేసినట్లు వివరించారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాల నివారణ, నియంత్రణపై వివిధ శాఖల అధికారుల మధ్య పటిష్ట సమన్వయం, సమాచార మార్పిడి, తక్షణ స్పందనకు వీలుగా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు చేరిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి ప్రత్యేక బందాలకు అందించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

ప్రజలతో పాటు అధికారులు, సిబ్బంది ఎవరైనా సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ [illegible] తెలియజేయవచ్చని, సరైన సమాచారాన్ని అందించి వ్యాధుల కట్టడిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులకు సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిఎంఇ ఆసుపత్రుల్లో 77 మంది డాక్టర్ల పోస్టుల భర్తీకి ఈనెల 17న వాకిన్ రిక్రూట్మెంట్ జరగనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్టు పద్ధతిలో 40 మంది ప్రొఫెసర్లు, 37 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ చేస్తారు. విజయవాడ హనుమాన్‌పేటలోని ఓల్డ్ జిజిహెచ్ క్యాంపస్ డిఎంఇ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వాకిన్ రిక్రూట్మెంట్ జరుగుతుంది. వివరాలకు http://apmsrb.ap.gov.in/msrb లేదా https://dme.ap.nic.in వెబ్‌సైట్లను చూడొచ్చు. నేషనల్ హెల్త్ మిషన్ లో 15 ఎపిడిమాలజిస్ట్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదలైంది. కాంట్రాక్టు విధానంలో భర్తీకి చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 10 నుండి 16 వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకోసం ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు వెబ్ సైట్‌ను చూడొచ్చు.

విద్యా వ్యవస్థలో మార్పుతోనే

సమాజం మార్పు

మెగా పేరెంట్ టీచర్స్ మీట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తే సమాజంలో కూడా మార్పు సులభంగా తీసుకురాగలమనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ బాలికల హైస్కూల్, జూనియర్ కళాశాల, కాలేఖాన్‌పేట గోపు వెంకట నానారావు మున్సిపల్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో మంత్రి కొల్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల పనితీరుని ప్రతి తల్లిదండ్రులకూ తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కాస్త తోడ్పాటు, చేయూత అందిస్తే రికార్డులు సృష్టించే సత్తా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు ఉందన్నారు. పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టు, వారిలోని టాలెంట్, పిల్లలలోని లోపాలను తల్లిదండ్రులకు వివరించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ప్రతి స్కూల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. దేశానికి ఉన్న అతిపెద్ద ఆస్తి యువతేనని అన్నారు. వారికి మెరుగైన విద్య అందిస్తే చరిత్ర సష్టించగలరన్నారు. గతంలో విజన్ 2020 ప్రకటించినప్పుడు చాలామంది ఎద్దేవా చేశారని, కానీ నేడు ఐటి ఫలాలను ప్రజలకు అందించామని అన్నారు. ప్రతి దేశంలో తెలుగు వారు ఐటి రంగంలో కీలక స్థానాల్లో ఉన్నారన్నారు. అదేస్ఫూర్తితో ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచానికి కావాల్సిన సాంకేతిక వ్యవస్థను అందించే అవకాశం మన రాష్ట్రానికి ఉందన్నారు. ప్రభుత్వ కళాశాల 89 శాతం పర్సంటేజితో ఉత్తీర్ణత కావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివి 980 మార్కులు సాధించిన విద్యార్థిని మంత్రి సన్మానించారు. వొకేషనల్ కోర్సులో రాష్ట్ర స్థాయిలో రెండు స్థానం, జిల్లాలో తొలి స్థానం సాధించిన మట్టా సాయిని అభినందించారు. అలాగే మహిళా పట్ల ఎలాంటి చిన్న తప్పిదానికి పాల్పడినా క్షమించేదిలేదని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారికి సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని పేర్కొన్నారు. ప్రతి స్కూల్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానిస్తామని చెప్పారు. ఎయిడెడ్ స్కూళ్లను ఆక్రమించుకోవడానికి గతంలో వైసిపి ప్రభుత్వం ప్రయత్నించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాఠశాలల ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఒత్తిడి లేని విద్యా వ్యవస్థ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని చెప్పారు. పిల్లలు ఏం చదువుతున్నారో, ఏం చేస్తున్నారో, ఎవరిని కలుస్తున్నారనే విషయాలపై తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

నేటి నుంచి సుజికాన్-2025

వార్త 8లో

దోమల ఉధృతి

ప్రబలుతున్న విష జ్వరాలు

ప్రజాశక్తి - గన్నవరం : పల్లెల్లో దోమలు విజంభించడంతో జనాలు అల్లాడుతున్నారు. వానలతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. చెత్త కుళ్లిపోయి దుర్వాసన కొడుతోంది. మురుగు వల్ల అదే సమస్య వస్తుంది. దీంతో దోమలు పెరిగి జనాలపై దాడులు చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గన్నవరం పట్టణంలో కనీసం పొంగింగ్ చేయడం లేదంటున్నారు. పట్టణంలోని చెంచులకాలనీ, గౌడపేట, ముస్లింపేట, దళితవాడ తో పాటు శ్రీనగర్ కాలనీలో మురుగు నిలిచిపోతుంది. దోమలకు నిలయంగా మారాయని నివాశితులు తెలిపారు. విష జ్వరాలు అధికంగా రావడంతో ఆ సుపత్రుల్లో రోగులు పెరుగుతున్నారు. మలేరియా, డెంగ్యూ వస్తుందని జనాలు భయపడుతున్నారు. కేసరపల్లిలో చెత్త సమస్య తలెత్తింది. వానల వల్ల చెత్తను తరలించడం కష్టంగా మారుతుంది. అజ్జంపూడి, తెంపల్లి, బిబి గూడెం, చిన ఆవుటపల్లి, ముస్తా బాద, సూరంపల్లి గ్రామాల్లో డ్రైయిన్లు పారడం లేదు. మురుగుతోదో మలు ఉత్పత్తి పెరిగి విజంభిస్తున్నాయని జనాలు తెలిపారు. ఇప్పటికే జ్వరాలతో బాధలు పడుతున్నామ నిచెప్పారు. ముస్తాబాద్, గన్నవరం ఆసుపత్రుల్లో జ్వరాల రోగల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ లాంటి ది వస్తే చికిత్సలు చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. విజయవాడ లాంటి ఆసుపత్రికి రోగులను తరలించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీలో చెత్త, మురుగు శుభ్రం చేసే పరిస్థితి కనిపించడం లేదు. నిధుల్లేక పోవడమే కారణమని అంటున్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం బిల్లులు మం జూరు నిలిపేయడంతో నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీల్లో ఇదే ప రిస్థితి నెలకొంది. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం బిల్లులు మం జూరు నిలిపేయడంతో నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీల్లో ఇదే ప రిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవడానికి అధికారులు ముందుకు రావడం లేదు. మురుగు గోతుల్లో బ్లీచింగ్, కిరోసిన్ చల్లిస్తే దోమలు ఉత్పత్తి ఉండదని అంటున్నారు. గన్నవరంలో వార్డుల్లో రెండు రోజుల కోసారి కూడా చెత్తను తీసుకెళ్లడం లేదని తెలిపారు. ఎక్కడ చెత్త అక్కడే ఉంటోంది. దీంతో జనాలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. అధికారులు పారిశుద్ధ మెరుగుదలకు, దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపైనే నిల్వ ఉన్న మురుగు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు
కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

ఉద్యోగ అవకాశాలు

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరం (ఎన్‌టిఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లు)
- విజయవాడ రూరల్
- పెనుగంచిప్రోలు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- బాపులపాడు
- పెదపారుపూడి
- గూడూరు
- కృత్తివెన్ను
- మోపిదేవి
- పెడన

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్లో పాల్గొని, నగరంలోని పర్యాటక ప్రదేశాన్ని సుందరీకరణకు సహకరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశాల మేరకు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా, నగరంలోని ప్రధాన పర్యాటక ప్రదేశమైన బరం పార్క్‌ను సుందరీకరించే దిశగా ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పెయింటింగ్ కాంపిటీషన్‌ను రెండు కేటగిరీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి కేటగిరీలో 12 ఏళ్లు పైబడిన వారికి నేలపైన, 12 ఏళ్లలోపు వారికి డ్రాయింగ్ షేప్‌లపైన పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఫ్లోర్ పెయింటింగ్‌కు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.7500, మూడో బహుమతి రూ.5 వేలు, 4వ బహుమతి రూ.3 వేలతోపాటు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులు ఐదు ఉన్నాయని తెలిపారు. రెండో క్యాటగిరిలోని వారికి ట్రోఫీ బహుమతులు ఉన్నాయని తెలిపారు. ఫ్లోర్ పెయింటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొనేందుకు 7075196840 కు దరఖాస్తు చేయాలని సూచించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఉంటాయని తెలిపారు.

అత్యాచారం కేసులో ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడైన విజయవాడ వాంబే కాలనికి చెందిన అత్తిలి కనకరాజుపై నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి జి.రాజేశ్వరి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న యువతిపై 2018 జూన్ 23న అత్యాచారం చేశాడు. అప్పటి అజిత్ సింగ్‌నగర్ సిఐ ఎం.వి.వి.జగన్ మోహనరావు నిందితుడిని అదే ఏడాది జూన్ 29న అరెస్టు చేని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువైనందున జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జి.రాజేశ్వరి తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ఆడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రాధా, సిఎంఎస్ సిఐ జగదీశ్వర రావు, సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించారు.

చిరువ్యాపారులు కాల్‌మనీ బారిన పడొద్దు

గోదావరి - కృష్ణా సహకార సొసైటీ చైర్మన్ వెంకట్రావు

ప్రజాశక్తి - పెనమలూరు : చిన్న మధ్య తరహా చిరు వ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా ఉండటమే లక్ష్యంగా గోదావరి - కృష్ణా సహకార సొసైటీని స్థాపించామని, అందరి సహకారంతో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని చైర్మన్ మేడూరి జీవన్ వెంకట్రావు అన్నారు. స్థానిక తాడిగడప సెంటర్ వద్ద ఉన్న సంస్థను గురువారం నాడు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సభ్యులు ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాము సేకరించే పొదుపు సొమ్మును చిరు వ్యాపారులకు నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇస్తున్నామని త్వరలో డ్వాక్రా పొదుపు సంఘాల మాదిరిగా నారీ సంకల్ప పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టామని, ఇప్పటికే ఉమ్మడి కృష్ణాజిల్లాలో 12 శాఖలు ఉండగా, గత నెల 30న అవనిగడ్డ, కైకలూరు, హనుమాన్ జంక్షన్,గన్నవరం, విస్సన్నపేట, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, రామవరప్పాడు ప్రాంతాల్లో నూతన శాఖలు ప్రారంభించామని వివరించారు. ఈ సందర్భంగా సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కే నిరీక్షణ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అమరావతిలో ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి

ఉచిత వైద్య శిబిరంలో వక్తలు

ప్రజాశక్తి - తుళ్లూరు : అమరావతిలోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సౌజన్యంతో ఏపీ సిఆర్డిఏ ఆధ్వర్యంలో తుళ్లూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. 200 మంది ఈ శిబిరానికి హాజరు కాగా బసవతారకం ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచితంగా వారికి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. త్వరలోనే అమరావతిలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు కానున్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఇక్కడ సేవలందించనుందని అన్నారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు యర్రబాలెంలోని అర్బన్ హెల్త్ సెంటర్ (యుహెచ్‌సి)లో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బసవతారకం ఆసుపత్రి సీఈఓ డా. కూరపాటి కృష్ణయ్య మాట్లాడుతూ అమరావతిలో సిఆర్డిఏ సౌజన్యంతో 2 రోజులపాటు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని పోగేట్టేందుకు రాజధాని అమరావతిలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామన్నారు. ముందుగా క్యాన్సర్‌ను గుర్తిస్తే తక్కువ ఖర్చుతోనే నయం చేయవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధి సోకితే జీవితం ముగిసిపోయినట్టు కాదన్నారు. పలు రకాల క్యాన్సర్లను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చన్నారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి కేన్సర్‌పై విస్తత అవగాహన కల్పించామన్నారు. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌ను నిర్ధారించేందుకు ఖర్చుతో కూడుకున్న పరీక్షలను తాము ఉచితంగా నిర్వహిస్తున్నామని అన్నారు. త్వరలోనే అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. వైద్యశిబిరంలో బసవతారకం ఆసుపత్రి సీఓఓ సునీల్ టాండన్, వైద్యబందం (హెచ్‌ఒడి)లు హరికష్ణ, సంతోష్, కష్ణప్రసాద్, వైద్యులు శ్రవణకుమారి, సులోచన, రవిశంకర్, అబ్దుల్, సిమ్రన్‌తో కలిసి నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్ సిబ్బంది సేవలు అందించారు. సిఆర్డిఏలోని విభాగాల అధికారులు, సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. సిఆర్డిఏలోని పలువురు ఉద్యోగులు వైద్యశిబిరంలో అందించిన సేవలను వినియోగించుకున్నారు.

పిబి సిద్ధార్థలో పేరెంట్స్ మీట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని, వత్తివిద్యలకు కత్రిమమేధ(ఏఐ) పోటీ కాదని, ఎక్కువమంది లాయర్, ఇంజనీర్, డాక్టర్ కావాలనుకోవడం సహజమని, అవి మాత్రమే గొప్ప కాదని రాష్ట్రప్రభుత్వ సలహాదారు, ఏపీ ఎన్.ఆర్.టి. సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ వేమూరు అన్నారు. గురువారం విజయవాడ పి.బి. సిద్ధార్థ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం, దేవుడు కోసం కాకుండా ఏది ఇష్టమో అదే చేయాలని, ఎంత చేయగలరో అంతా చేయాలని చెప్పారు. మీ పిల్లలే బెస్ట్ అని ప్రోత్సహించాలన్నారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు, డ్రగ్స్ కి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. అకాడమీ జాయింట్ సెక్రటరీ నిమ్మగడ్డ లలితప్రసాద్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చుండు వెంకటేశ్వర్లు తల్లికి వందనం పథకంలో భాగంగా

విద్యార్థుల తల్లులను వేదికపైకి ఆహ్వానించి సత్కరించారు. ఈ సమావేశానికి 764 మంది మాతమూర్తులు హాజరయ్యారు. ఈ మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విషయాలపై చర్చించారు. ఆడిటోరియం దగ్గర ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఫొటోబూత్ దగ్గర విద్యార్థులు, తల్లిదండ్రులు ఫొటోలు దిగారు. అనంతరం తల్లి పేరుతో మొక్కలు నాటారు.

దుర్వాసనరాని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆయన గురువారం రామలింగేశ్వర నగర్ పర్యటించి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో దుర్వాసన రాకుండా ఏర్పాటు చేయనున్న ఓడర్ కంట్రోల్ యూనిట్‌లను పరిశీలించారు. అన్ని సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఓడర్ కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేసి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓడర్ కంట్రోల్ యూనిట్ను ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవి పాడైపోయినప్పుడు అలారం, సెన్సార్ ద్వారా పనిచేసేందుకు కూడా సిస్టం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలేజ్ విద్యార్థులకు తమ చదువుల్లో భాగంగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లపై అవగాహన కల్పించాలన్నారు. యూనిడో ప్రాజెక్ట్ ద్వారా ఎస్‌టిపిలో జరుగుతున్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి తమకు నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జున్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కే షమ్మీ, పర్యవేక్షణ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ విధానాలతో విద్య రంగం నిర్వీర్యం : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ విద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ అన్నారు. గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినా విద్యారంగ సమస్యలు అలాగే మిగిలి ఉన్నాయన్నారు. పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. అనేక విశ్వ విద్యాలయాలకు వైస్ ఛాన్సలర్‌లు లేక ఇన్చార్జిల పాలల్లో కొనసాగుతున్నాయన్నారు. ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లతోపాటు బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాల విలీనంతో వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని విమర్శించారు.

CHANGE OF NAME

I, KATIKI RAKESHNATH (Old Name), S/o K.SATYANARAYANA R/o D.No: 24-13-24, SENAGASETTY VARI STREET, BAVAJI PET, VIJAYAWADA NTR District, Andhra Pradesh, PIN code - 520003, INDIA. have changed my name from KATIKI RAKESHNATH (Old Name), to KATIKI RAKESHNADH (New Name), SAME AS INTIMATED TO THE GENERAL PUBLIC

పేరు మార్పు / సవరణ

నేను పనస రజని, D/o పనస మల్లేశ్వరరావు W/o కనుగుల రాంబాబు, నివాసం: డోర్ నెం. 20-4/1-139/9, జామతోట రోడ్డు, అమరావతి కాలనీ, వీధి నెం.1, న్యూ ఆర్.ఆర్.పేట, గ్రేస్ పబ్లిక్ స్కూల్, విజయవాడ.
నా యొక్క పూర్వపు పేరు పనస రజని D/o పనస మల్లేశ్వరరావు, ఇప్పుడు వివాహం అనంతరం మరియు జ్యోతిష్యం ప్రకారం నా పేరును **కనుగుల లత** W/o **కనుగుల రాంబాబు** **(Kanugula Latha, W/o Kanugula Rambabu)** గా మార్పు చేయటం జరిగినది. నేటి నుండి నా పేరును **కనుగుల లత** గా పిలవబడును.

ఆధార్‌లో పేరు మార్పు

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, గరికపర్రు గ్రామ డోర్ నెం. 7-87ఎరు కాపురస్తులు కుంపటి మహేష్ బాబు గారి భార్య కుంపటి ఉషారాణి, వయస్సు: 26 సంవత్సరంలు (ఆధార్ నెం. 3788 6536 6560) అను నేను
నా వివాహనికి పూర్వం నా పేరు సొంగ ఉషారాణి అయివున్నది. తదువరి నాకు వల్లూరు రమేష్ గారితో వివాహము జరిగినందున హిందూ సాంప్రదాయముల ప్రకారం నా పేరు వల్లూరు ఉషారాణిగా నా ఆధార్ నందు నమోదు అయివున్నది. మా ఇరువురికి మనస్ఫర్థలు వచ్చిన కారణముగా మేము ఇరువురుము విడిపోయి ఫ్యామిలో కోర్టు విజయవాడ నందు E.C.OR NO. 1791/2022 రుగా విడాకులు పొంది యున్నాము. తదుపరి నాకు కుంపటి మహేష్ బాబు గారితో వివాహము జరిగియున్నది. కావున నా ఆధార్ నందు నా భర్తగారి పేరు కుంపటి మహేష్ బాబు అని నా పేరు కుంపటి ఉషారాణి అని మార్పు చేయు నిమిత్తం ఈ అఫిడవిట్ ఇవ్వడమైనది.
కుంపటి ఉషారాణి
7997848133

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 186/2024

బిట్వీన్:
ఆకేటి @ శ్రీపతి హేమశ్రీ .... పిటీషనర్
మరియు
ఆకేటి రాజేష్ .... రెస్పాండెంట్
టు,
ఆకేటి రాజేష్, తండ్రి : సుబ్రహ్మణ్యం, నివాసం : డోర్ నెం. 1/112, కళ్యాణ్‌నగర్, శివగంగ గుడి దగ్గర, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
పై నెంబరు ఓ.పి.లో రెస్పాండెంటు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 25-7-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీకు పరోక్షంగా తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 25-7-2025

ఎ.శ్యామ్‌ప్రసాద్
ఎం.సురేష్‌బాబు
మచిలీపట్నం. **పిటీషనర్ తరపు అడ్వకేట్స్**
ది.10-7-2025 **మచిలీపట్నం.**

ఆర్థిక సాయం అందజేస్తున్న బొప్పిడి ఉషారామకృష్ణ దంపతులు

మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించడం అభినందనీయమని ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ అన్నారు. గండిగుంట అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు బొప్పిడి ఉషారామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినికి రూ. 10వేల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతి గురువారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఉషారామకృష్ణ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండి ఇంజనీరింగ్ విద్యలో ప్రతిభ కనపరుస్తూ మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థి నికి ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు కంచర్ల గంగాధరరావు, నీటి సంఘం అధ్యక్షుడు నాదెళ్ల యుగంధర్ ప్రసాద్ తదితరులు ఉషా రామకష్ణ దంపతులను అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : విలువలతో కూడిన విద్యను అభ్యసించిన వారే ఉత్తమ గురువులు అవుతారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. చిన అవుటపల్లి పుణ్య చారిటీస్ వృద్ధాశ్రమ అధినేత జాస్తి విజయ భూషణ్ కుమార్ ఆధ్వర్యంలో గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల అభినందన సభ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యా యులను సత్కరించడంతో వారిలోని స్ఫూర్తి మరింత పెరుగుతుందన్నారు. ప్రతి ఏడాది ఉపాధ్యాయులను ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులను మరింత ఉత్తమంగా తీర్చిదిద్దాలని ఆకర్షించారు. పేదరికానికి విద్య అడ్డుకారదని నిరూపించాలని తెలిపారు. వెనకబడిన విద్యార లను గుర్తించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సూచించారు. హెచ్ఎం డి.ఝాన్సీ రాణి, పుణ్య ఛారిటీస్ అధినేత జాస్తి విజయా భూషణ్ కమార్, గన్నె వెంకట్రావు, నర్రా సీతారామారావు, గూడపాటి తులసీమోహన్, పడమట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ

ట్రైసైకిళ్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి, కొల్లు రవీంద్ర అన్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు గురువారం స్తానిక హైనీ ఉన్నత పాఠశాల బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.45 లక్షల విలువైన 150 ట్రై సైకిల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎస్ఆర్ నిధులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనివార్య కారణాలతో కదల్లేని స్థితిలో ఉన్నవారికి వాహనాలు సమకూర్చడం మానవతా దక్పథానికి నిదర్శనం అన్నారు. గతంలో రూ.3 వేలు పెన్షన్ అందిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.6 వేలు పెన్షన్ అందిస్తోందన్నారు. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పెన్షన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి,చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డి సి ఎం ఎస్,చైర్మన్ బండి.రామకృష్ణ, టిడిపి నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవాలి : జడ్జి

మాట్లాడుతున్న న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-గుడివాడ : కోర్టులతో పెండింగ్లో ఉన్న కేసులను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మధ్యవర్తిత్వం-దేశం కోసంలో పరిష్కరించుకోవాలని మండల న్యాయసేవాధికార కమిటి చైర్మన్ అదనపు జాల్లా న్యాయమూర్తి 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని బార్ అసోసియేషన్ హాల్లో మద్యవర్తిత్వం - దేశం కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులను త్వరగతిన పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అరుధతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శ్రీనివాసులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రజాసేవే వత్తిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం పెనమకూరులోని బందరు కాలువ వంతెన వింగ్ వాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 50 సంవత్సరాల నాటి పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ అభ్యర్థన మేరకురూ. 90 లక్షలతో 4 వింగ్ వాల్స్ నిర్మాణం, 15 మీటర్ల రోడ్ నిర్మాణానికి శంఖస్థాపన చేశారు. ఉయ్యూరు నుండి ఐలూరు వరకు ప్రధాన రహదారి కావడంతో ఈ నిర్మాణాన్ని రెండు నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. సర్పంచి ఎన్. గంగాభవాని, ఎంపీటీసీ మధుబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వీరంకి పరుశురాం, వీరంకి వరహాల రావు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎంఎల్ఎ వర్ల కుమార్‌రాజా

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వానికి నిర్మాత్మకమైన అందిస్తున్నామని కాబట్టి రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దష్టి సారించాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ఏ .విద్యాసాగర్ సూచించారు. గురువారం స్తానిక ఎన్ జి ఓ భవన్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ ఆ స్థాయిలో ప్రభుత్వ పనితీరు లేదన్నారు. ఉద్యోగులకు పది పి ఆర్ సి లు పెండింగ్లో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అయిన ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పిఆర్ సి కమిషన్ వేస్తుందని ఎదురు చూస్తున్నామని కానీ అలాంటి చర్యలకు ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమన్నారు. అలాగే మూడు డి ఏ లు పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు 27,500 కోట్లు ఉన్నాయని కూటమి ప్రభుత్వం వచ్చాక 7500 కోట్లు చెల్లించారని, మిగతా 20 వేల కోట్లు కూడా దశల వారిగా చెల్లించడానికి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించడం తప్ప మిగతా సమస్యలన్నీ అలానే ఉన్నాయని అన్నారు. అలాగే సిపిఎస్ ఉద్యోగుల పై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్కాస్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలు ఉన్న వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వారి సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమం చేయడానికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా స్పష్టంగా చేశారు.ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో ప్రధాన కార్యదర్శి.డివి రమణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి. కష్ణ,ఏపీ ఎన్జీవోస్ తూర్పు కష్ణా అధ్యక్ష కార్యదర్శులు ఆకూరి. శ్రీనివాసరావు, ఏ.వెంకటేశ్వర రావు, కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి పరిధిలో గురువారం సుమారు 35 సంవత్సరాల మధ్య వయసు గల మగ వ్యక్తి కొత్తగా నిర్మాణంలో ఉన్న వెస్ట్ బైపాస్ టోల్ గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్డులో చనిపోయి ఉన్నాడని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. మృతుడు నలుపు రంగు జీన్స్ ప్యాంట్ గ్రీన్ కలర్ రౌండ్ నెక్ టీ షర్టు ధరించి ఉన్నాడని, ఎరుపు రంగు పైన తెలుపు చెక్స్ ఆఫ్ హ్యాండ్ షర్టు పక్కన ఉందన్నారు. మతిని వివరాలు తెలిస్తే గన్నవరం పోలీస్ స్టేషన్లో 9440 627042 కి ఫోన్ చేయాలన్నారు.

గుట్కాలు విక్రయిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యాసంస్థల సమీపంలో మాదక ద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉన్న విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్య నారాయణ అన్నారు. యువతకు సురక్షితమైన వాతావరణాన్ని, మాదకద్రవ్య రహిత సమాజ కల్పనే లక్ష్యంగా "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్"ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు తో జీవించవలసిన యువతను మాదకద్రవ్యాల ఊబిలోకి దించి, వారి జీవితాన్ని అగాధంలోకి నింపుతున్న మాదకద్రవ్యాల, గంజాయి, పొగాకు, గుట్కా, విక్రేతలపై కఠిన చర్యలు తక్కువనే అన్నారు. వ్యాపారస్తులు తమ లాభాల కోసం కాక విద్యార్థులు యువత బంగారు భవిష్యత్ నాశనం చేసే విధంగా ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

ఫ్లెక్సీ ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వైసిపి ఫ్లెక్సీని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెనమలూరు నియోజకవర్గం ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు రామావతు శ్రీకాంత్ నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆకునూరు గ్రామంలో ఈనెల 8వ తేదీన ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలో పార్టీ శ్రేణులు అభిమానాన్ని చాటుతూ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి మహానేతకు ఘన నివాళులర్పించారు . ఘన నివాళులు చూసి తట్టుకోలేక కొందరు వ్యక్తులు ఫ్లెక్సీని చించి వేసి విరగ్గొట్టి పడవేశారు. జరిగిన ఘటనను స్థానిక పార్టీ కార్యకర్తలు గుర్తించి వైఎస్ఆర్ విగ్రహం వద్ద దుండగుల దుశ్చర్యకు నిరసనగా కొద్దిసేపు నినాదాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలు పలువురు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

విగ్రహం ఏర్పాటుపై హైకోర్టు స్టేటస్ కో

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న గాంధీ విగ్రహం నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 7న గన్నవరానికి చెందిన అన్నే విజయ్ కుమార్, సుధా లక్ష్మిలు గాంధీజీ విగ్రహాన్ని రోడ్డు పక్కన ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఏర్పాటు చేస్తున్నారని హైకోర్టులో ప్రజా పిటిషన్ (రిట్ పిటిషన్) వేయడంతో న్యాయమూర్తి స్టేటస్ కో ఇచ్చారు. ఈ ఉత్తర్వుల కాపీలను కోర్టు ద్వారా వివిధ శాఖల ప్రభుత్వాధి .కారులకు పంపారు. ముఖ్యంగా గన్నవరంలోని ఆర్అండ్ బి, పంచాయతీ రాజ్, పంచాయతీ అధికారులకు స్టేటస్ కో నోటీసులు పంపారు. అయితే అధికారులు పట్టించుకోకుండా గాంధీజీ విగ్రహం ఏర్పాటుకు మెటీరియల్ తోలి పనులు చేయడానికి సిద్ధమయ్యారు. హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని పరిస్థితి ఎక్కడ ఉందని పిటిషన్ దారు అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్స్ ఇచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా విగ్రహం పెడితే హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను ధిక్కరించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

తానా సభల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

పి4లో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలి

ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: ఉత్తర అమెరికా సంఘం ఆధ్వర్యంలో జరిగిన 24వ తానా సభల్లో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ చంద్రబాబు విజన్ 2020ను అందిపుచ్చుకున్న ప్రవాసాంధ్రులు అందరూ ఈరోజు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉంటూ జన్మభూమి మీద మమకారాన్ని చూపిస్తూ పుట్టిన గ్రామ అభివద్ధికి మీరు చేస్తున్న సహాయాలు అభినందనీయమన్నారు. నందిగామ నియోజకవర్గంలో కరోనా సమయంలో అనేక గ్రామాల్లో తానా సభ్యులు సొంత నిధులతో కూరగాయలు పంపిణీ చేశారని తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు తానా ఆధ్వర్యంలో తమ నియోజకవర్గంలో నిర్వహించారన్నారు. పి4 పథకం ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం చేస్తున్న కృషికి సహకరించాలని కోరారు.

బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి శ్రీ స్వామివారి దేవస్థానమునకు దత్తత దేవాలయమైన శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానముకు చెందిన తిరుమలగిరి గ్రామంలో గల 22.18 ఎకరాల భూమిని కౌలు నిమిత్తం గురువారం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో వత్సవాయి మండలం సింగవరం గ్రామానికి చెందిన బి రామకష్ణ సంవత్సరానికి 1.56 లక్షల రూపాయలకు హెచ్చు పాట పాడుకొని కౌలు భూమిని దక్కించుకున్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం బొగ్గు సంభాళింపు విభాగములో అగ్నిమాపక దళ

విన్యాసాలను చీఫ్ ఇంజనీర్ పి.శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ప్లాంట్ నందు పనిచేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రాథమిక దశలోనే అగ్నిని ఆర్పి వేయడం ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రమాదము పసిగట్టగానే ఫైర్ ఆలారము మోగించాలన్నారు. అందుబాటులో ఉన్న అగ్నిప్రమాద సాధనాలతో మంటలను ఆర్పుటకు ప్రయత్నం చేయాలి. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ బీటెన్ సింగ్, భద్రతా అధికారి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె గురువారం ఐదో రోజుకు చేరింది. ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. గోపాల్, పరిమి రవి, శ్రావణ్ కుమార్, కండెల శ్రీను, దాసు, బ్రహ్మం పాల్గొన్నారు.

పశు సంపదను పెంచాలి : తాతయ్య

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలో పశు సంవర్ధక శాఖ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో పశుసంవర్ధక శాఖ పురోగతీ సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు రాజగోపాల్ మాట్లాడుతూ భారతదేశం నందు వికసితభారత 2047, అలాగే ఆంధ్రప్రదేశ్ నందు స్వర్ణాంధ్ర 2047 అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి సివిఎపి 2047 కార్యక్రమంలో రాబోయే కాలంలో పురోగతికి అవకాశం ఉన్న రంగాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అందులో ముఖ్యంగా పశువులు ఉత్పత్తులైన పాలు, మాంసము మరియు గుడ్లు ఉత్పత్తిని 15 శాతానికి పెంచి పురోగతిని మరియు అభివద్ధి సాధించాలని ఇందుకు కావాల్సిన ప్రణాళికలు తయారు చేయుట మరియు పశు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలాగా తగిన చర్యలు తీసుకునేలాగా అలాగే గ్రామాల్లోనూ మరియు పశువులకు దానా మరియు గడ్డి పెంపకం కేంద్రాల ప్రారంభించి తక్కువ ధరకు దానా మరియు గడ్డిని తప్పనిసరిగా

అందించేలాగా కొన్ని ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు రావాలని డిపార్ట్మెంట్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భవాని ప్రసాద్, నియోజకవర్గంలో గల పశు వైద్యులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం "58వ డివిజన్ డాబా కొట్లు సెంటర్ నూజివీడు బస్టాప్ వద్ద ఆధునికరించిన 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' నగరపాలక సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఉమా ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ 2014లో టిడిపి ప్రభుత్వ పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు తక్కువ ధరకే శుద్ధి చేసిన మంచినీరు అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలపాటు మంచినీరు అందించామన్నారు. అనంతరం 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్లాంట్ నిర్వహణ నిర్లక్ష్యానికి గురైందని, ప్రజలకు ఉపయోగపడే ప్లాంటును మూసివేయాలని కూడా కౌన్సిల్లో తీర్మానం చేసేందుకు ప్రతిపాదనలు వెళ్లాయన్నారు.మరలా తిరిగి 2024 లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యానికి గురైన ప్లాంటు గురించి అధికారులతో మాట్లాడి సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బొండా

ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.సింగ్ నగర్, వడ్డెర కాలనీ, ఇందిరా నాయక్ నగర్, నందమూరి నగర్ తదితర ప్రాంతాల వారికి 20 లీటర్ల శుద్ధి చేసిన మంచినీరు కేవలం 5 రూపాయలకే సబ్సిడీ ధరకు అందించడం జరుగుతుంది అని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇదే తరహా ప్లాంట్లను నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణారావు, పిరియా జగదాంబ, ఎరుబోతు శ్రావణి పాల్గొన్నారు.

ఏడాది పాలనలో సంక్షేమాభివృద్ధి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని జయంతిపురం గ్రామంలో బుధవారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని కూటమీ ప్రభుత్వం ఏడాది కాలంలోనే కాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, క్లస్టర్ అడుసుమల్లి

ప్రభాకర్ పాల్గొన్నారు. **విస్సన్నపేట:** పుట్రేల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం గ్రామంలో దుకాణ యజమానులతో మరియు ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీ ప్రమాదములో మరణించిన రామాల రమ్య సంస్మరణ సభలో పాల్గొని రమ్య కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయల సుబ్బారావు, నాయకులు అరిగే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గురుపూర్ణిమ వేడుకలు

విజయవాడ: గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ గురు విశ్వస్ఫూర్తి సౌజన్యంతో మధురానగర్‌లోని స్ఫూర్తికుటుంబం ట్రస్ట్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ట్రస్ట్ కోశాధికారి చొప్పరపు నారాయణరావు తెలిపారు. అనంతరం సభా కార్యక్రమం విజయవాడ కోర్టుల వద్ద ఉన్న కెఎల్ రావు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు పండిట్ ఉమానాధ శర్మ, దీప్తి ప్రసన్న, మేకా రజినీకాంత్, రత్న కిషోర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమారి తాన్యశ్రీ నృత్యం అలరించింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య ఉండగా డ్రైనేజీ పూడికను తీసే పనులను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ప్రత్యక్షంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీలు పూడుకుపోవడం వల్ల వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుమీద నిలిచిపోయిన సందర్భాలు ఉన్నాయని కాబట్టి ప్రతి ఒక్క వ్యాపార సముదాయం(బడ్డీకోట్లు) యజమానులు సహకరించి వారి కొట్టు ముందు ఉన్న డ్రైనేజ్ పూడికతీత పనులకు సహకరించాలేని కోరారు. లేనిపక్షంలో పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను కొనసాగించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జూపూడి పంచాయతీ కార్యాలయం ముందు స్థానికుల ఆందోళన దిగడంతో జూపూడి పంచాయతీ సమావేశం గురువారం రసాభాసగా మారింది. కొంత కాలం క్రితం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధుల నిర్వహణ కోసం గ్రామానికి చెందిన కె.బాబురావును తాత్కాలికంగా నియమించారు. ఇతనిని పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు గ్రామపంచాయతీ తీర్మానం అవసరమని అధికారులు సూచించడంతో గురువారం పంచాయతీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ తీర్మానం అజెండాలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిక విషయాన్ని దాచి ఉంచడంతో పాలకవర్గం అనుకూలమైన బి నాగేశ్వరావుతో పాటు గతంలో విధుల నుంచి తొలగించిన బి ప్రసాద్‌లు దరఖాస్తు చేసుకున్నట్లు అజెండాలో పేర్కొంటూ వీళ్లలో ఒకరిని ఎంపిక చేసుకోవాలని పంచాయతీ సభ్యులు సూచించారు. అయితే దరఖాస్తు చేసుకున్న గత ఫీల్డ్ అసిస్టెంట్ పై పోలీస్ కేసు ఉండడంతో అతని తొలగించి నాగేశ్వరావును సర్పంచ్‌తో పాటుగా సభ్యులు బలపరిచారు. విషయం తెలిసిన ఉపాధి హామీ కార్మికులు పంచాయతీ కార్యాలయం చేరుకొని ప్రస్తుతం తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న బాబురావును కొనసాగించేలా తీర్మానం చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. పంచాయతీ పాలకవర్గం ఎంపిక చేసిన నాగేశ్వరరావుకు మద్దతుగా మరికొందరు ఆందోళన చేశారు. ఈ విషయంపై సర్పంచ్ కాకి దేవ మాత, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సమావేశంనకు హాజరైన సభ్యులు అందరూ నాగేశ్వరావు కి మద్దతు తెలపడంతో అతని పేరు తీర్మానం చేసి అధికారులకు పంపమని తెలిపారు. ఉపాధి హామీ చట్టం అధికారులను వివరణ కోరగా తమకు పంచాయతీ

తీర్మానం అందలేదని తీర్మానం పరిశీలించిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తామన్నారు. విషయం తెలిసిన ఉపాధి హామీ కార్మికులు తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్ రావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఉపాధి హామీ కార్యాలయానికి వచ్చి పంచాయతీ తీర్మాంచిన వ్యక్తి పేరు ప్రకటించవద్దని నిజాయితీగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న బాబురావును కొనసాగించాలని కోరినట్లు సమాచారం.

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిగా మోహన్‌బాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిగా జి.మోహన్ బాబు గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనరేట్ నుండి కష్ణాజిల్లా డిఎస్ఓ గా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్చార్జి డి ఎస్ ఓ గా పనిచేసిన వి.పార్వతి రాజమండ్రి బదిలీ అయ్యారు. మోహన్ బాబు తొలుత కలెక్టరేట్‌లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జెసి గీతాంజలి శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

సంక్రమిత వ్యాధులపై సర్వే

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని తమిరిస గ్రామంలో గురువారం రాష్ట్ర ఎన్సిడి టీం ఆద్వర్యంలో మచిలీపట్నం మెడికల్ కాలేజీ వైద్యులు సంక్రమిత వ్యాధులపై సర్వే నిర్వహించారు. డాక్టర్ కె.శ్రావణి విద్యార్థులతో కలిసి ఈసర్వే వేశారు. మెడికల్ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ బలుసులమ్మ నర్సింగ్ విద్యార్థులతో కలిసి తమిరిస గ్రామంలోని ఇంటి ఇంటికి వెళ్ళి సర్వే నిర్వహించారు. అసంక్రమితర్వాదులైన బిపి,డయాబెటిస్ వంటి వ్యాధులు పరీక్షలు చేసి ఎత్తు బరువు చూసి తగు సలహాలు సూచనలు చేశారు. ప్రతిరోజు యోగా వ్యాయామం చేయాలని డాక్టర్ సాయికిరణ్ తెలిపారు. సూపర్వైజర్ విక్టర్, ఎంఎల్‌హెచ్ దుర్గాభవాని, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశాలు పాల్గొన్నారు.

కొండలమ్మకు పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆషాడ మాసోత్సవాల్లో భాగంగా జరుగుతున్న శ్రీ శాకంబరీ దేవి వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పాల్గొన్నారు. ముందుగా దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాలు, డప్పు వాయిద్యాల మధ్య మధ్య అమ్మవారికి సమర్పించనున్న ఆషాడ సారే(పట్టు వస్త్రాలను) శిరస్సుపై ఉంచుకొని, దేవస్థానం సమీపం నుండి ఊరేగింపుగా తీసుకొచ్చిన ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేల హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ప్రదక్షిణల చేసి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి సమర్పించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం శేష

వస్త్రంతో గౌరవ సత్కారం చేసి, అమ్మవారి చిత్రపటం, లడ్డు ప్రసాదాన్ని అందచేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు చైర్మన్ పొట్లూరి రవి పాల్గొన్నారు.

జాబ్‌మేళా గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 16 న మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో జరిగే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా పోస్టర్ ను మంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నమని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 30 కంపెనీల ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నా మన్నారు. ఇంటర్వ్యూ ఎలా ఉంటుందో చెప్పడమే

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

లక్ష్యంగా 13 నుండి 15 వరకు నేషనల్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఎవరైనా రిజిస్టర్ చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్,చైర్మన్ బండి రామకృష్ణ ,పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మైనార్టీల సంక్షేమానికి .కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మొహర్రం సందర్భంగా షియా ముస్లిం సోదరులకు, ఆస్థానాలకు ఆర్థిక సాయం చెక్కులు శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ మైనార్టీలకు 5 వేలు కోట్ల బడ్జెట్, సబ్ ప్లాన్ ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అవసరమైన మేరకు బడ్జెట్ రిలీజ్ చేసి మైనార్టీల అభివద్ధికి అండగా నిలిచామన్నారు. మచిలీపట్నంలో 109 మంది స్థానాలకు రూ.6 లక్షల ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. బందరులో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను మరింత అభివద్ధి చేయడంతో పాటుగా, పిల్లలను చేర్చాల్సిన బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి

- మెగా పేరెంట్స్ మీట్‌లో పలువురు వక్తలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. గన్నవరం మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి రవి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, నాయకులు గుడవల్లి నరసయ్య పాల్గొన్నారు.

వికెఆర్ కళాశాలలో... : గన్నవరం మండలం కేసరపల్లి వికెఆర్ కాలేజీలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు నవీన్, జాషువా, ఆర్ఎస్ పాల్గొన్నారు.

వి.యస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో : అలాగే స్థానిక వి.యస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్, పాఠశాల పూర్వవిద్యార్థి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఖాజా అబ్దుల్ మొయిన్ బేగ్, గన్నవరం పూర్వ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ తిరివీధి వెంకయ్య, పాఠశాల డైరెక్టర్ రెవ. బ్రదర్ బాలశౌరి, రెవ. బ్రదర్. జిమ్మికురియోకోస్, రెవ.బ్రదర్. భల్లాజోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.యశోద లక్ష్మి, జిల్లా సమన్వయ అధికారి ఏ. మురళీకష్ణ , జిల్లా ఎస్పీ శ్రీ.గంగాధర్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం డిసిఓ , ఎస్పీ డైనింగ్ హాల్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక ఏ ఏఎన్ఎం అండ్ వివిఆర్ ఎస్ ఆర్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విశ్రాంతి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీల్ రావు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. స్కూల్ వైస్ ప్రెసిడెంట్ కె.వి.కష్ణారావు పేరెంట్ టీచర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఏ. పద్మావతి, పాఠశాల ప్రిన్సిపల్ కుంజుమన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : తోట్లవల్లూరులో మండల ప్రజా పరిషత్ మెయిన్ పాఠశాలలో ప్రధానోపాధ్యా

గన్నవరంలోని వికెఆర్ కళాశాలలో...

యురాలు విజయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.రాధిక, ఉపాధ్యాయులు పి ఎన్ డి ప్రసాద్ విద్యార్థులకు డైరీలు, కాపీ బుక్స్, 1,2 విద్యార్థులు కు పలకలు బహుకరించారు. విజయలక్ష్మి,కోటేశ్వరరావు కె.రమ్యబిందు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రాజేష్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ దేవరపల్లి మెయిన్ పాఠశాలలో జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడో వార్డులోని ఎంపీపీ స్కూల్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, డిఎస్పి టి విద్యా శ్రీ, సర్పంచ్ గో రుముచ్చు ఉమా పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పామర్రు** : మండల పరిధి నిమ్మకూరులోని ఏపీఆర్జేసీ లో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, సర్పంచ్ శ్రీను,కాలేజీ ప్రిన్సిపాల్ సుభాషిణి, మైసూర్ బాబు,అంజలి, కళాశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం లోని స్థానిక నోబుల్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో 19వ వార్డు డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, షార్కి పాఠశాల కరస్పాండెంట్,జె ఎం కమలానంద్, కార్పొరేటర్ బందెల థామస్ నోబుల్, సర్పంచ్ జి డేవిడ్ రాజు,రిటైర్డ్ జిల్లా పరిషత్ హెచ్ ఎం పి వి వెంకట్రావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అలాగే మచిలీపట్నం మండలంలోని కానూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రముఖ వైద్యులు పిన్నమనేని చంద్రమోహన్, ద్విజేంద్రబాబు, ఎస్ఎంసీ చైర్మన్ శివసాయి ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. పోమూరి వెంకటేష్, స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే కొమ్మారెడ్డి స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు చైర్మన్ యిల్లూరి లీలా కష్ణ , కతివెన్ను మండల పశువైద్య అధికారి డాక్టర్ నాగిశెట్టి సుశ్యాంత్ స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ కరెస్పాండెంట్ కెయస్. వి. జి. శోభ , వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : పేదరికంతో బాధపడుతూ చదువుకోలేని విద్యార్థులు కోసమే ఆర్కే విద్యాసంస్థల స్థాపించినట్లు ఆర్కే విద్యాసంస్థల కరస్పాండెంట్, ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుతో కలిసి ఆర్కే జూనియర్ కళాశాలలో ఆయన పాల్గొన్నారు. ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ డి శివరామకష్ణ, ప్రముఖ విద్యావేత్త ఎస్ వెంకటేశ్వరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ పి ఛాయాదేవి పాల్గొన్నారు.

అలాగే బందరులోని జార్జి కారనేషన్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు గడ్డం రాజు, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, 26 డివిజన్ తెలుగుదేశం మైనారిటీ యువ నాయకులు ఎండి మొబైల్ అధినేత ఎండి జిలానీ, టిడిపి నాయకులు చెరుకూరు సూరిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి మండల పరిధిలో నారాయణరావు నగర్ ఎంపీ మోడల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి కొడాలి మార్కెటింగ్ యార్డ్లో చైర్మన్ తోట కనకదుర్గ, మండల విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైతేపల్లి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని, విద్యార్థులు, తల్లిదండ్రుల నుద్దేశించి ప్రసంగించారు. యార్డు చైర్మన్ అన్నే ధనయ్య, నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, వైస్ ఎంపీపీ దూళిపూడి కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఈడుపుగల్లులో సర్పంచ్ పందిపాటి ఇందిర పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, పాఠశాలలు కేవలం విద్యా బోధన వరకే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి కేంద్రంగా మారాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు అన్నారు. మండలంలోని ఆత్కూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాధర్ రావు మాట్లాడారు.

బందరులోని ఆర్‌కె జూనియర్ కళాశాలలో...

బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి స్కూల్‌లో...

బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ స్కూల్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మెగా పిటిఎంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించాలని ప్రభుత్వం తపన పడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారంఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,453 పాఠశాలల్లో దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మెగా పీటీఎంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కూడా పీటీఎం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తోందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు విద్యార్థులు శ్రమించాలన్నారు. మెగా పీటీఎంలో భాగంగా తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అమ్మ పేరిట ఓ మొక్క కార్యక్రమం ద్వారా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులు, తల్లిదండ్రులకు మొక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో యువీ సుబ్బారావు, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ షేక్ బాజీబీ, పాఠశాల హెచ్‌ఎం బి.హేమలత, ఈగల్ సెల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్ అంధకారమవుతుందని కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు తెలిపారు. కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. గురువారం వత్సవాయిలోని ప్రభుత్వ పాఠశాలలోనూ, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలోనూ పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** స్థానిక కేఎంఆర్ అండ్ ఎంఎస్ఆర్ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు నాగేశ్వరరావు, ముత్తంశెట్టి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఎంఈఓ ఈ.సుధాకర్, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి పాల్గొన్నారు. **విజయవాడ సిటీ:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు అన్నారు. 50వ డివిజన్‌లో గురువారం కస్తూరి సీతారామయ్య, మరుపిళ్ళ చిట్టి మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లో పేరెంట్స్ సమావేశం జరిగింది. సత్యబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో టీచర్‌తో పాటు పేరెంట్స్ పాత్ర చాలా ముఖ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ ప్రేమలత, విజయ తదితరులు పాల్గొన్నారు. సుందరమ్మ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, హెచ్‌ఎం గ్రేసమ్మ పాల్గొన్నారు. **ఎడ్యుకేషన్:** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని శారద కళాశాల సంస్కృత విశ్రాంత ఆచార్యులు పట్టాభి రామారావు అన్నారు. గాంధీనగర్‌లోని శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం తల్లి దండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న విద్య నేర్పిన గురువును, తల్లి దండ్రులను మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ, కమిటీ సభ్యులు శ్యామ్ ప్రసాద్, శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శారదా మణి పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **తిరువూరు:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని గత విద్యా సంవత్సరంలో ఫిషరిస్ గ్రూపులో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కళాశాల విద్యార్థిని ప్రత్యూషను సత్కరించి రూ. 25 వేలు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో జివిజె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని లైబ్రరీ, కంప్యూటర్లను ప్రారంభించారు. **నందిగామ:** కాకాని వెంకటరత్నం కళాశాలలో జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపల్ పి.రాయప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి బాబురావు, ఉమామహేశ్వర గుప్త, వాసిరెడ్డి శివరామకృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ: తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపించి, ఆదరించాలని ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు. సెంట్రల్

నియోజకవర్గంలోని 59వ డివిజన్ ఎంకె బేగ్ నగరపాలక సంస్థ పాఠశాల, 62వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల,64వ డివిజన్ కండ్రిక ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. దీనికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్య అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని, మెరుగైన విద్య ఆందించేందుకు ఉపాధ్యాయుల కషితో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, సూచనలను ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనకు, సౌకర్యాల కల్పనకు విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాలు ఉపయోగపడతాయని అన్నారు. నిర్బంధకరమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉండదని, ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యంగా ఉండేలా పెడుతున్నామని, విద్యార్థులు ఎవరైనా ఇంటి వద్ద నుంచి భోజనం తెచ్చుకుని తింటామంటే అవకాశం కల్పిస్తామని, పాఠశాలలో కొన్ని సమస్యలను సమావేశాలలో తల్లిదండ్రులు చెప్పారని అయ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు చేపడతామని అన్నారు. **తిరువూరు:**బాల్య దశ నుండి విద్య పట్ల ఆసక్తి కలిగి ఉన్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించు తారని, విజ్ఞానానికి పేద ధనిక తేడాలు ఉండవని ఎస్సై సత్యనారాయణ అన్నారు. తిరువూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణను ఉపాధ్యాయ సిబ్బది శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. **జగ్గయ్యపేట:** బాలల సమగ్ర అభివద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని పట్టణ ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్త మైనేని రాధా పేర్కొన్నారు. గురువారం కాకనినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్‌ఎం శివలత, ఎస్‌ఎంసి ఛైర్మన్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ: ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచకుండా మీనమేషాలు లెక్కిస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి రాష్ట్రంలోని ఇంజినీరంగ్ కార్మికులతో పాటు పారిశుద్య కార్మికలు సిద్ధమయ్యారని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె గురువారం నాటికి 16వ రోజుకు చేరింది. అర్ధనగ్న ప్రదర్శనతో కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఆప్కాస్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతూ కార్మికులు చేసిన నినాదాలు హోరెత్తాయి. కార్మికులనుద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ...ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచడానికి కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు. కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై పలు రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చలనం లేదని, తప్పని పరిస్థితుల్లో ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా పారిశుధ్య కార్మికులను కూడా రంగంలోకి దింపి, ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తున్నారని, ఈ సమ్మెను ఉధృతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికవర్గం సిద్దంగా ఉన్నారని హెచ్చరించార. మునిసిపల్‌శాఖ, సిడిఎంఎ మంత్రులు, అధికారులు వేతనాల పెంపు అంశంలో దోబూచులాడుతూ స్పష్టత నివ్వడం లేదని పేర్కొన్నారు. గత 16 రోజుల నుంచి ఇంజినీరింగ్ కార్మికులు అన్ని రకాలుగా నష్టపోతూ రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేస్తున్నా, ప్రజాప్రతినిధులకు, అధికారులకు , కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని పేర్కొన్నారు. తమను చర్చలకు పిలిచి వేతనాల పెంపుపై ఒక స్పష్టత లేకుండా, ఎప్పుడోకప్పుడు వేతనాలు పెంచతాములే అనే ధోరణిలో ఏదో మొక్కుబడిగా అన్నట్లు సిడిఎంఎ అధికారులకు తమకు చెప్పడం అత్యంత దారుణం, బాద్యతారాహిత్యం అని ధ్వజమెత్తారు. జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని స్పష్టంగా ఉన్నా, ఏడాది కాలం నుంచి పార్కు వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఇదే రీతిలో స్కిల్డ్ వర్క్ చేయించుకుంటూ...అన్‌స్కిల్డ్ వేతనాలు ఇంజినీరింగ్ కార్మికులకు ఇవ్వడం అత్యంత దారుణమని ధ్వజమెత్తారు. ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి వస్తున్నారని, దీని వల్ల వర్షాకాలంలో శానిటేషన్ లోపించి, నగరాలు, పట్టణాలు దుర్వాసనతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. కార్మికుల సమ్మె కారణంగా జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు టి తిరుపతమ్మ, కోశాధికారి స్టీఫెన్‌బాబు, మన్నే బుజ్జమ్మ, టి చిన్న, వెంకట్రావు, స్వరూప, వై దుర్గాప్రసాద్, సుందరయ్య, రమేష్, దుర్గారావు, నల్ల శ్రీను, సైదులు, టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆయుర్వేద-ఆహారం'పై సదస్సు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

సరైన చర్మ ఆరోగ్యాన్ని, లోపల నుండి మొత్తం శ్రేయస్సును అందించడానికి సరళమైన సహజ నివారణలను ఆశ్రయించాలని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమితకృష్ణన్ అన్నారు. నగరంలోని ఓ హొటల్ నందు.ఆయుర్వేదం ఆహారం అనే అంశంపై గురువారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదం, హెర్బల్ టీలు, పసుపు వంటి సహజ ఆహారాలను ఆహారంలో చేర్చడంతో పాటుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. బుద్ధిపూర్వక ఆహార ఎంపికలు చేసుకోవాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు. శుభ్రమైన ఆహారం వాత, పిత్త, కఫాలు అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేదం సూచిస్తుందని తెలిపారు. బాదం వంటి పోషకమైన ఆహారాలతో పాటు, ఆహారంలో హెర్బల్ టీలను కూడా తీసుకోవాలని అన్నారు. కాలానుగుణ పండ్లు, కూరగాయలను, ఆకుకూరలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.. చర్మ ఆరోగ్యానికి సుగంధ ద్రవ్యాలను, ఆరోగ్యకరమైన కొవ్వుల కోసం నెయ్యిని జోడించాలని పేర్కొన్నారు.

‘పి4’ పై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పి 4 కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి బంగారు కుటుంబాలు- మార్గదర్శిల అను సంధానం ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ నుండి క్షేత్రాధికారులతో పి 4 కార్యక్రమం అమలుపై జూమ్ మీటింగ్ నిర్వహించి నియోజకవర్గం వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి ు-4 (ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తు న్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే ఆగస్టు నెల 15వ తేదీ నాటికి 15 లక్షల కుటుంబాలను మార్గదర్శిలకు అనుసంధానం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. జిల్లాలో ఇప్పటికీ 60 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని వాటిని మార్గదర్శిలతో అనుసంధానం చేసే ప్రక్రియ ఆశించిన విధంగా ముందుకు సాగడం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి ఇకపై ప్రత్యేక దృష్టితో వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా నియోజకవర్గానికి 8 నుంచి 10 వేల కుటుంబాలను మార్గదర్శిలకు

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

అనుసంధానం చేయాలన్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బందిని భాగస్వామ్యం చేసి వారి పరిధిలో జీవితంలో ఎదిగి సుస్థిర స్థానంలో ఉన్న మార్గదర్శిలను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన బంగారు కుటుంబాలను వారికి అనుసంధానం చేయుటకు కృషి చేయాలన్నారు.ఈ జూమ్ మీటింగ్లో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డ్వామా పిడి శివప్రసాద్,, రహదారులు భవనాలు ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు లోకేష్, నటరాజు , మార్కెటింగ్ ఏడి నిత్యానందం, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జెడ్పిసిఈఓ కన్నమ నాయుడు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఐఎఎస్లు

కుంభకోణం డిగ్రీ కాఫీ షాపుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : విజిబులిటీ ఎస్సెట్స్ కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలంలోని కేసరపల్లి శివారు దుర్గాపురంలో హెచ్సిఎల్ క్యాంపస్ సమీపంలో గ్రామ పంచాయతీ ఏర్పాటు చేస్తున్న కుంభకోణం డిగ్రీ కాఫీ షాపుకు గురువారం రాష్ట్రస్థాయి ఐఏఎస్ అధికారులు శంకుస్థాపన చేశారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి అలోక్ ప్రేమ్ నగర్, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు క్రిష్ణతేజ కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కష్ణ తేజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో స్విమ్మింగ్ పూల్స్, క్రికెట్ నెట్స్, కాఫీ, టీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వీటి ద్వారా గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం వస్తుం దన్నారు. డీపీఓ జె. అరుణ, డీఎల్పీఓ సంపత్ కుమారి, సర్పంచ్ చెట్రోలు లక్ష్మీ మౌనిక, ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు, ఎంపీటీసీ సభ్యులు శౌరీ కిషోర్ పాల్గొన్నారు.

ఏడాది పాలనపై ప్రచారం

ప్రజాశక్తి-కోదూరు : రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఆపలేదని ది మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోడూరు 3వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాన్ని మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సంవత్సర కాలంలో అందించిన సంక్షేమ పథకాల గురించి తెలిపి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత ప్రసాద్, పాశం పాండురంగారావు, పిల్లి మల్లికార్జునరావు, అప్పికట్ల రవీంద్ర పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామ పంచాయతీ ద్వారా జరుగుతున్న డోర్ టు డోర్ చెత్త సేకరణను ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ గురువారం పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామంలో మురుగునీరు ఎక్కడ నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పంచాయతీ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం తాగునీటి సరఫరా లో క్లోరినేషన్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్లో భాగంగా గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోపీఆర్ డి ఏ జె ఎల్ నరసింహారావు, పంచాయతీ సర్పంచ్ గోసాల జ్యోతి, లవకుమార్, కుసుమ కుమార్ పాల్గొన్నారు.

గన్నవరం టిడిపిలో గ్రూపులు

ప్రజాశక్తి-గన్నవరం : తెలుగుదేశం పార్టీలో నాయకులకు,కార్యకర్తలకు సరైన గౌరవం ఇవ్వాలని లేకుంటే చర్యలు తప్పవని సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పదేపదే హెచ్చరిస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం గన్నవరం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమలు చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసరపల్లి గ్రామంలో గురువారం టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో సీనియర్లను పిలవకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా వదిలెయ్యటంతో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. శుక్రవారం కేసరపల్లి గ్రామంలో జరగనున్న ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావు గడప గడపకు కార్యక్రమం కోసం గురువారం ఏర్పాటు చేసిన సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశానికి తమకు తమకు సమాచారం ఇవ్వకుండా ఎలా నిర్వహించారని నిలదియ్యటంతో వివాదం చెలరేగింది. ఇందులో భాగంగా ఒక వర్గం సీనియర్ నాయకులకు తెలియకుండా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసు కున్న మాజీ ఎంపీపి పొట్లూరి బసవరావు, గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ జాస్తి శ్రీధర్ బాబు, పార్టీ నాయకులు శౌరి కిషోర్ వెళ్లి ప్రత్యర్థులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంకట్రావు మిమ్మల్ని పిలవద్దని చెప్పారు. మమ్మల్ని ఏం చేయమంటారు... వారు చెప్పటంతో పొట్లూరి బసవరావు తరుపున ఉన్న కార్యకర్తలు జరుగుతున్న సన్నివేశం చూసి ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తెలియకుండా, ఆహ్వానించకుండా కార్యక్ర మాలు చేపడితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చ రించారు. దీంతో గ్రామ టిడిపి అధ్యక్షులుగా ఉన్న వ్యక్తు_లు సమావేశం జరపకుండా వెళ్లి పోయారు. ఈ పరిస్థితి మండలంలోని చాలా గ్రామాల్లో ఉన్నాయని సీనియర్లు చెప్తున్నారు.

పెదకళ్ళేపల్లిలో శాకంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్ళేపల్లి గ్రామంలో కొలువుదీరిన దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవాలయంలో దుర్గా దేవికి గురువారం శాకంబరి అలంకరణ నిర్వహించారు. ఆషాఢ మాసంలో ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ్ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధ ప్రసాద్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల కూరగాయలు, పండ్లు , పూలతో అలంకరించారు. ఆషాఢ మాసంలో శాంభరి అలంకరణ స్వామివారికి, పార్వతి అమ్మవారికి, దుర్గమ్మకి నిర్వహించగా, పెదకళ్ళేపల్లి గ్రామస్తులు ఆషాఢ మాస సారె ను సమర్పించారు. అలాగే మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం వేద పండితులు ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ ఆయన తండ్రి కీర్తిశేషులు వెంకట రామలింగ శాస్త్రి జ్ఞాపకార్థం 30 వేల రూపాయలతో స్వామివారికి అమ్మవారి అలంకరణకు సంబంధించి కూరగాయలు పండ్లు ను వితరణగా అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ తో పాటు, ఆలయ అధికారి తోట చెన్నకేశవ సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల : తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన బైక్ ర్యాలీలో వివిధ గ్రామాల నుండి యువత భారీగా పాల్గొన్నారు. శ్రీకాకుళం సెంటర్లో ఘంటసాల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ సమక్షంలో 30 కేజీల కేక్ కట్ చేశారు. అనంతరం టీడీపీ, జనసేన యువత ఏర్పాటు చేసిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో చిన్న మేడలో సత్కరించారు. వివిధ గ్రామాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొన్నారు.

వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లిలోని శ్రీ మలయాళ స్వామివారి పెద్దాశ్రమ ప్రాంగణంలో వేద పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ కావూరి కోదండ రామయ్య తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాసాశ్రమం, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ సాంస్క్రీట్ యూనివర్సిటీ వారి సహకారంతో వేద పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేద పాఠశాలలు చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన అన్ని కులాలకు చెందిన, భారతీయ సనాతన ధర్మ విశ్వసించే విద్యార్థుల నుంచి ఈ ఏడాది నుంచి ఎంటిసి కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కూడా యాజమాన్యమే కల్పిస్తుందని తెలిపారు. వివరాలకు 70756 65766కు సంప్రదించాలన్నారు.

మొవ్వలో సమ్మె విజయవంతం

ప్రజాశక్తి-మొవ్వ : దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె మొవ్వ మండలంలో విజయవంతమైంది. సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెదపూడి వంతెన సెంటర్ నుండి కూచిపూడి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కూచిపూడి సెంటర్లో సభను నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు డి రాజారత్నం, వేదవతి, అనితా, శివకుమారి, దేవామణి, ఎస్తేర్ రాణి, కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, బొల్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు, నాగభూషణం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, డొక్కు వడ్డీ కాసులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-కోడూరు : ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ విజయవాడలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కోడూరు గ్రామానికి చెందిన బండారు మణికంఠను టి.ఎస్.ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం తిరుపతి శ్రీనివాసరావు 20 వేల రూపాయల నగదును మణికంఠకు అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

నేటి నుంచి సుజికాన్-2025

యూరాలజీలో వివిధ విభాగాలపై అధ్యయనం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: యూరాలజికల్ ఎక్సలెన్స్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోయే 36వ సదరన్ యూరాలజిస్ట్స్ అసోసియేషన్ వార్షిక సదస్సు 'సుజికాన్-2025' ఈ నెల 11 నుండి 13 వరకు మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. ప్రశాంత్ హాస్పిటల్ కేంద్రంగా జరిగే ఈ సదస్సుకు సంబంధించి వివరాలను తెలియజేసేందుకు ఎంజీరోడ్డులోని ప్రశాంత్ హాస్పిటల్లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు వెయ్యి మంది యూరాలజిస్టులు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతాంరని, తాజా ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ 75 ట్రేడ్ స్టాళ్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రధాన యూరాలజికల్ సబ్ స్పెషాలిటీల్లో 50కి పైగా శాస్త్రీయ సెషన్లు నిర్వహించబడతాయన్నారు. మాస్టర్ క్లాస్‌లు, ఆచరణాత్మక అభ్యాసంతో సహా 8 కేంద్రీకృత ఉప స్పెషాలిటీ సమావేశాలు జరుగుతాయన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు, క్యూరేటెడ్ కుటుంబ అనుభవాలు కొనసాగుతాయని వివరించారు. సుజికాన్-2025 ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధీరజ్ కాసరనేని మాట్లాడుతూ రెండు దశాబ్దాల తరువాత ఇప్పుడు పూర్తి స్థాయి రోబోటిక్ సర్జరీ, లేజర్ టెక్నాలజీ, అధునాతన యూరాలజికల్ కేర్‌ను అందించే నగరంలో ఆ

వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం గౌరవంగా ఉందన్నారు. ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి.వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ సమిష్టి కృషి, సమన్వయంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి డాక్టర్ జి. అజయ్‌కుమార్, సైంటిఫిక్ కమిటీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పి.శ్రీమన్నారాయణ, సోగస్ ఏపీ, తెలంగాణ కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాసరావు, వాగస్ అధ్యక్షుడు డాక్టర్ జి.రవిశంకర్, ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె.ప్రశాంత్‌కుమార్ కాసరనేని పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు గ్రామంలో 5వ వార్డులో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఎనికెపాడు గ్రామ సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో 5వ వార్డు సభ్యులు కోనేరు వెంకట నారాయణ ప్రారంభించారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రక్షిత మంచినీటి సరఫరా పథకము ద్వారా 60 లక్షలతో లక్ష ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ వాటర్ ట్యాంకు ద్వారా సుమారు వెయ్యి కుటుంబాలకు వాటర్ సదుపాయాన్ని కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచమళ్ల శ్రీనివాసరావు, బి రాజేంద్రప్రసాద్, పి శ్రీనుబాబు, ఎం దేనా, ఎన్ కుమారి, ఎస్‌కే నాగూర్ బాష పాల్గొన్నారు.

వీరులపాడు తహశీల్దార్‌గా రవికుమార్

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల తహశీల్దార్‌గా పి.రవికుమార్ జుజ్జూరులోని తహశీల్దార్ కార్యాలయంలో

గురువారం బాధ్యతలు చేపట్టారు. రవికుమార్‌కు ఇన్చార్జి తాసిల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు లేకుండా త్వరగా పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీ వాహిని ఇంజినీరింగ్ కళాశాలలో తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని బూత్

లెవెల్ అధికారులకు సామర్థ్యాన్ని పెంచే శిక్షణ కార్యక్రమం గురువారం ఆర్డీఓ మాధురి నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో బూత్ లెవెల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. అధికారులు ప్రామాణిక విధానాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి ఓటరు సమాచారం పరిశీ లనలో జాగ్రత్త వహించాలని సూచనలు ఇచ్చా రు. ఎన్నికల నియమావళి పట్ల పూర్తి అవగాహనతో ఉండి, విధులను పారదర్శకంగా నిర్వ హించడం ద్వారా ప్రజలకు నమ్మకం కల్పించా ల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. శిక్షణలో ఎన్నికల ప్రక్రియ, ముఖ్యంగా ఓటరు లిస్టుల పరిశీలన, సరిచూడుట వంటి అంశాలపై వివరించారు.

చెస్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గురుపౌర్ణమి సందర్భంగా విశ్వకర్మ అకాడమీ నిర్వహించిన చెస్ పోటీల్లో అండర్-8 విభాగంలో పట్టణంలోని నాగార్జున హై స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న ఎం.గణపతి మొదటి బహుమతి సాధించాడు.

అండర్-13 విభాగంలో 8వ తరగతి చదువుతున్న కె యశ్వంత్ రెండో బహుమతి, యు కొవిద్ మూడో బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న చిన్నారులను నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపల్ చావా కృష్ణయ్య అభినందించారు.

సమాజంలో గురువు స్థానం విశిష్టమైనది

శారద డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సమాజంలో గురువు స్థానం విశిష్టమైనదని, ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా విద్య నేర్పిన గురువును మరువకూడదని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ అన్నారు. గాంధీనగర్‌లోని శారద డిగ్రీ కళాశాలలో గురు పూజా మహోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా గణిత పండితులు, విశ్రాంత గణిత శాఖ అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త అత్మూరి మల్లికార్జున శర్మకు ఘన సత్కారం, గురు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుందా రామ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత మార్గంలో నిలిపేందుకు గురువు ఎంతో కృషి చేస్తారని అన్నారు. సత్కార గ్రహీత బ్రహ్మశ్రీ అత్మూరి మల్లికార్జున శర్మ మాట్లాడుతూ గురు -శిష్యుల సంబంధం ఎంతో ఉన్నతమైనది అన్నారు. తమ కన్నా ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఎదగడం తమకు ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర శర్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గురు పూజోత్సవం పురస్కరించుకొని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎ హిమబిందు, సీనియర్ న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరావు, బద్దుల వెంకట రామయ్య, ఈ వి జగన్నాథరావు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల సేవలను కొనియాడారు.

ముగిసిన శాకాంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులు పాటు దుర్గగుడిలో నిర్వహించిన శాకాంబరీ ఉత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిశాయి. ఈ ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలివచ్చారు. శాకాంబరీ దేవి అలంకరణలో దర్శనం ఇచ్చిన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఈవో శీనానాయక్ దంపతులు పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా దుర్గాదేవి స్వర్ణ కవచ అలంకారంతో పాటు శాకంబరీ దేవిగా వివిధ రకములైన డ్రై ఫ్రూట్స్, పండ్లు, కూరగాయల అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా మూడు రోజులు యాత్రికులకు ఉచితంగా కూరగాయలతో తయారు చేసిన కదంబం ప్రసాదాన్ని అందించారు. సుమారు రెండు లక్షల మంది యాత్రికులు ఇంద్రకీలాద్రికి విచ్చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు. గురువారం వేకువ జామున పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల గిరి ప్రదక్షిణ ఘనంగా సాగింది.

కెబిఎన్ 'ఐ' హబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : డిగ్రీ స్థాయి నుంచే విద్యార్థుల్లో వ్యాపార నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించాలని, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమానికి యువతరమే కీలకమని ప్రముఖ వ్యాపారవేత్త, ఎఆర్ఎస్‌వి బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్ అన్నారు. కెబిఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐ హబ్ కేంద్రాన్ని గురువారం సతీష్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మక శక్తి అధికంగా ఉంటుందని, వారిలో వ్యాపార నైపుణ్యాలు పెంచి, దేశాభివద్ధికి వారి శక్తిని ఉపయోగించేలా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ వివిధ అంశాలపై తమ విద్యార్థులు ఇప్పటికే ఆరు స్టార్టప్ లు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యశోష్ణవేణి మాట్లాడుతూ స్టార్టప్‌ల ప్రారంభం, పెట్టుబడి

ఏర్పాటు తదితర విషయాల గురించి ఐ హబ్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఇతర కళాశాలల విద్యార్థులు కూడా ఈ కేంద్రం ద్వారా సహాయం పొందవచ్చన్నారు. డాక్టర్ జి.మోహన శీలా, డాక్టర్ కె.వి.ఎన్.ఆర్. సాయికష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామయిశోష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

25 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. బుధవారం 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 25 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్‌బాబు మొత్తం 25 మందిలో నలుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున రూ.60 వేలు మిగిలిన 21 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.2.10 లక్షలు మొత్తం 25 మందికి రూ.2.70 లక్షలు జరిమానా విధించారు .ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలిపారు.

సామ్‌సంగ్ ఎం9 ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సామ్‌సంగ్ తన సరికొత్త స్మార్ట్ మానిటర్ ఫ్యామిలీని ప్రకటించింది. ఇందులో ఎం9ను స్వీకరించినట్లు సంస్థ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథీ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎం9 (ఎం90ఎస్ఎఫ్), ఎం8 (ఎం80ఎస్ఎఫ్), ఎం7 (ఎం70ఎఫ్) మెరుగైన ఎడిషన్‌లు ఉన్నాయని తెలిపారు. అధునాతన ఏఐ ఫీచర్లతో, కొత్త ఉత్పాదనలు పని, వినోదం కోసం మరింత వ్యక్తిగతీకరించిన, కనెక్ట్ చేయబడిన స్క్రీన్‌ను అందిస్తాయని తెలిపారు సామ్‌సంగ్ 4కె క్యూడీ-ఓఎల్ఈడీ అనేది ప్రకాశాన్ని ఏఐతో కలపడం ద్వారా, ఎం9 డిస్ప్లేను మానిటర్ కంటే ఎక్కువ చేస్తుందని తెలిపారు రియల్ టైమ్ పిక్చర్,సౌండ్ ఆప్టిమైజేషన్, సొగసైన ఆల్-ఇన్-వన్ డిజైన్, స్ట్రీమింగ్, వర్క్ టూల్స్ తో సజావైన యాక్సెస్‌తో, ఎం9 షార్ప్, స్మార్టర్, నిజంగా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుందని సామ్‌సంగ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.